క్లుప్తంగా

గ్రామీణ క్రీడలను ప్రోత్సహిద్దాం


కబడ్డీ పోటీలను ప్రారంభిస్తున్న వైస్ ఎంపీపీ గురుమూర్తి

ఇచ్ఛాపురం రూరల్: యువతలో ప్రతిభను వెలికి తీసేందుకు గ్రామీణ క్రీడలను ప్రోత్సహిద్దామని వైస్ ఎంపీపీ దున్న గురుమూర్తి పిలుపునిచ్చారు. మండలంలోని బూర్జపాడులో ఉత్కళాంధ్ర స్థాయి కబడ్డీ పోటీలు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సైతం చదువుతో పాటు క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో చిరంజీవి, వజీర్ అహ్మద్, ఎస్కే మదీన, ఎస్.వినోద్, ఎస్.కె.సాజన్‌లు పాల్గొన్నారు.

వైఎస్సార్ పోషణ కిట్లు పంపిణీ


కిట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ 20వ వార్డులో జగనన్న పోషణ కిట్లు ఆదివారం పంపిణీ చేశారు. వార్డులో ఉన్నటువంటి లేబర్ కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో కౌన్సిలర్ అంబటి మాధురి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అరవై మంది గర్భిణులు, బాలింతలకు అందించడం జరిగింది. కార్యక్రమంలో వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి అంబటి ఆనందరావు, సచివాలయ ఉమెన్ కానిస్టేబుల్ సంపతిరావు కన్యాకుమారి, అంగన్‌వాడీ కార్యకర్త కమల తదితరులు పాల్గొన్నారు.

వ్యాస రచన పోటీలు

సోంపేట: మండలంలోని బారువ శాఖా గ్రంథాలయంలో తెలుగు కవి శ్రీరంగం శ్రీనివాసరావు జీవిత చరిత్రపై వ్యాస రచన పోటీలు ఆదివారం నిర్వహించారు. బారువ పరిసర గ్రామాలకు చెందిన 30 మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు వరుసగా బి.శ్రేయ, పి.సాక్షి, పి.కుసుమ గెలుచుకున్నారు. విజేతలకు బహుమతులు అందజేశారు. గ్రంథాలయ పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

పోటీతత్వం అలవర్చుకోవాలి

వజ్రపుకొత్తూరు రూరల్: విద్యార్థి దశలోనే పోటీతత్వాన్ని అలవర్చుకోవాలని ఎస్ఐ మధుసూదన్‌రావు అన్నారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బైపల్లిలో నియోజకవర్గ స్థాయి క్విజ్ పోటీలు ఆదివారం నిర్వహించారు. ఈ పోటీల్లో పలాస మండలం బొడ్డపాడు విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలవగా, లోహరబందా విద్యార్థులు ద్వితీయ, కాశీబుగ్గ స్కూల్ విద్యార్థులు తృతీయ స్థానంలో నిలిచారు. విజేతలకు ఎస్ఐ మధుసూదన్‌రావు, ఎంపీటీసీ మడ్డు పరమేశ్వరి, నాయకుడు డొంక విద్యాసాగర్ చేతులమీదుగా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పూజా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బోర్లకు మరమ్మతులు


ముకుందపురంలో బోరు బాగు చేస్తున్న దృశ్యం

మందస: మండలంలోని కొత్తపల్లి పంచాయతీ ముకుందపురం, కొత్తపల్లి గ్రామాల్లో పాడైపోయిన బోర్లుకు ఆదివారం మరమ్మతులు నిర్వహించారు. మంచినీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడుతుండడంతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు, సర్పంచ్ సేనాపతి దివ్య ఆధ్వర్యంలో పలు బోర్లును బాగు చేయించారు. దీంతో ప్రజలంతా హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సేనాపతి మురళీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎస్.ఈశ్వరరావు, టి.గోపి తదితరులు పాల్గొన్నారు.

అలరించిన యతిరాజ్ హరికథా గానం


హరికథ గానం చేస్తున్న యతిరాజ్ భాగవతార్

కవిటి: మండలంలోని వివిధ గ్రామాల్లో శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ముత్యాలపేటలో ఈ ఉత్సవాల్లో భాగంగా ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ ఉగాది పురస్కార గ్రహీత బొంతలకోట యతిరాజ్ భాగవతార్ ఆలపించిన విరాటపర్వం హరికథా గానం ఆద్యంతం అలరించింది. అంతరించిపోతున్న కళలను పరిరక్షించడంలో కవిటి ఉద్దానం ప్రాంత ప్రజలు చూపుతున్న ఆదరణ అనిర్వచనీయమైనదని ఆయన పేర్కొన్నారు. హరికథా గానానికి వర్ధమాన కళాకారుడు చలపరాయి చాణిక్య మృదంగంతో, చలపరాయి రవి హార్మోనియంతో సహకారాన్ని అందించారు. కార్యక్రమంలో పరిసర గ్రామాలకు చెందిన పలువురు కళాకారులు పాల్గొన్నారు.


కవిటి: చింతామణి అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు


ఇచ్ఛాపురం: అమ్మవారి తిరువీధిలో పాల్గొన్న భక్తులు

జయ జయహే మహిషాసుర మర్దిని


సోంపేట: ఇస్కలపాలేంలో దీపారాధన నిర్వహిస్తున్న భక్తులు


సోంపేట: సోమపోలమాంబను దర్శించుకోవడానికి క్యూలైన్లో ఉన్న భక్తులు


ఇచ్ఛాపురం రూరల్: తులసిగాంలో దుర్గాదేవి అవతారంలో బొహిదేహి అమ్మవారు


టెక్కలి: భవానీనగర్‌లో మహిషాసుర మర్దిని అవతారంలో అమ్మవారు


మందస: నవగ్రహ సహిత చండీహోమం నిర్వహిస్తున్న దృశ్యం

అన్నిచోట్లా దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఆదివారం దుర్గాదేవి పలు అలంకరణల్లో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు మండపాలు, ఆలయాలకు వెళ్లి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. మహిళలు అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించారు.

– సాక్షి నెట్‌వర్క్


సోంపేట: మహిషాసుర మర్దినిగా సోమపోలమంబ దేవి


ఇచ్ఛాపురం: చక్రపాణి వీధిలో సామూహిక కుంకుమ పూజల్లో మహిళలు

‘బస్సు యాత్రను విజయవంతం చేయండి’


ఇచ్ఛాపురం రూరల్: మహిళలతో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

కవిటి: బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ కులాల అభ్యున్నతిని కాంక్షిస్తూ చేపడుతున్న సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం చేయాలని మండల కన్వీనర్ కడియాల ప్రకాష్ కోరారు. మండలంలోని బొరివంక సచివాలయం పరిధిలో ఈ మేరకు ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అత్యధిక సంఖ్యలో కార్యకర్తలు, పార్టీ శ్రేణులు భాగస్వాములు అయ్యేలా సమష్టిగా వ్యవహరించాలన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ నేతలు పీఎం తిలక్, పూడి లక్ష్మణరావు, వై.నీలయ్య, పి.నీలాచలం, పాండవ శేఖర్, బెందాళం శ్రీరాంప్రసాద్, దుద్ది సతీష్, పులకల శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.


కవిటి: మాట్లాడుతున్న కడియాల ప్రకాష్

ఇచ్ఛాపురం రూరల్: ఈనెల 26న ఇచ్ఛాపురం నుంచి చేపట్టనున్న ఉత్తరాంధ్ర మంత్రుల సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం చేద్దామని వైఎస్సార్‌సీపీ నాయకులు చినపాన ఖోగయ్య, సాడి గురుమూర్తిలు అన్నారు. ఆదివారం ముచ్చింద్ర పంచాయతీలో మహిళలతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందన్నారు. కార్యక్రమానికి పెద్ద ఎత్తున అన్ని వర్గాల ప్రజలు హాజరవ్వాలని కోరారు.

వాహనాల వేలంపాట నేడు

వజ్రపుకొత్తూరు రూరల్: పలు ఎక్సైజ్ కేసుల్లో స్వాధీనం చేసుకున్న ద్విచక్ర వాహనాలకు సోమవారం ఉదయం 11 గంటలకు పలాస స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో కార్యాలయంలో వేలంపాట నిర్వహించనున్నట్లు సంబంధిత అధికారి కె.కృష్ణారావు, తహసీల్దార్ బి.అప్పలస్వామి తెలిపారు. ఆసక్తి కలిగిన వారు తమ ఆధార్ కార్డుతో పాటు రూ.1000 ప్రవేశ రుసుంగా చెల్లించి హాజరు కావాలని, వేలంపాటలో వాహనాన్ని సొంతం చేసుకున్న అభ్యర్థులకు ప్రభుత్వ నిబంధనలు వర్తిస్తాయని తెలిపారు. కాగా ప్రస్తుతం కార్యాలయం పద్మనాభపురం రోడ్డులోని చైతన్య స్కూల్ వద్ద ఓల్డ్‌లో ఉన్న ‘వాలా బిల్డింగ్’కు మార్చబడింది. దీనిని అభ్యర్థులు గమనించాలని తెలిపారు.

క్రీడలు ఐక్యతకు ప్రతీకలు


కబడ్డీ పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీపీ దానయ్య

మందస: గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే క్రీడలు ఐక్యతకు ప్రతీకలని ఎంపీపీ డొక్కరి దానయ్య అన్నారు. మండలంలోని ఉద్దాన ప్రాంతమైన బహడపల్లిలో ఆదివారం సాయంత్రం జిల్లాస్థాయి జూనియర్ కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభించారు. రెండు రోజుల పాటు జరిగే ఈ క్రీడలనుద్దేశించి ఎంపీపీ దానయ్య మాట్లాడుతూ క్రీడలు మానసిక, శారీరక ఆరోగ్యానికి ఉపయోగపడతాయన్నారు. ఉద్దానంలో జానపద కళలు, క్రీడలకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. పండగలు, పర్వదినాల్లో కళలు, క్రీడలను ఎంతో సంబరంగా నిర్వహించుకుంటారని తెలియజేశారు. మొత్తం 53 టీమ్‌లు పాల్గొనగా, ప్రారంభ మ్యాచ్ అనంతగిరి–బహడపల్లి జట్ల మధ్య జరిగింది. కార్యక్రమంలో సర్పంచ్ బొడ్డు శాంతిప్రియ, గ్రామ కమిటీ అధ్యక్షుడు సాలీన జోగారావు, మాజీ సర్పంచ్ సార సోమేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ మామిడి కృష్ణారావు, గ్రామ పెద్దలు మామిడి తులసయ్య, సాలీన జగన్నాయకులు, సార దూర్వాసులు, సాలీన జానకిరావు, వైస్ సర్పంచ్ సాలీన పాపారావు, సీనియర్ కబడ్డీ సభ్యులు, యువకులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న కారు


క్షతగాత్రులను ఆస్పత్రికి తరలిస్తున్న దృశ్యం

కాశీబుగ్గ: పలాస మండలం లక్ష్మీపురం జాతీయ రహదారి టోల్‌ప్లాజా వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మహిళకు తీవ్రగాయాలు కాగా, యువకుడు స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. మధ్యాహ్నం రెండు గంటల సమయంలో సోంపేట మండలం కొజ్జిరియా గ్రామానికి చెందిన యువకుడు, ఆమె పెద్దమ్మలు నందిగాం వెళ్తుండగా వెస్ట్ బెంగాల్ నుంచి వచ్చినటువంటి కారు వెనుక నుంచి ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. సంఘటనపై కాశీబుగ్గ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జోరందుకున్న నిర్మాణ పనులు


ప్రారంభమైన నిర్మాణ పనులు

ఇచ్ఛాపురం: మున్సిపాలిటీ పరిధి రత్తకన్న 197/2 సర్వే నంబర్‌లో 102 మంది లబ్ధిదారులకు కేటాయించిన జగనన్న కాలనీ ఇంటి నిర్మాణాల పనులు జోరుగా సాగుతున్నాయి. గత నెల 27వ తేదీన పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్ నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా కాలనీకి చెందిన లబ్ధిదారులు మాట్లాడుతూ.. తమకు కేటాయించిన స్థలంలో టీడీపీ నేత నిర్మాణాలు చేయడానికి వీలులేదని చెప్పడంతో, నిర్మాణాలు చేపట్టలేకపోతున్నామని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీనికి స్పందించిన కలెక్టర్ వారం రోజుల్లో సమస్యను పరిష్కరించి లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందు లేకుండా చూడాలని, నిర్మాణాలకు అడ్డుపడే వారిపై క్రిమినల్ చర్యలు నమోదు చేయాలని సంబంధిత రెవెన్యు అధికారులను ఆదేశించారు. దీంతో రెవెన్యు అధికారులు సమస్యను పరిష్కరించడంతో 20 మంది లబ్ధిదారులు నిర్మాణ పనులు ప్రారంభించారు. వీరిలో మరి కొంతమంది గృహ నిర్మాణాల కోసం అన్నీ సిద్ధం చేసుకుంటున్నారు. జగనన్నకు చెబుదాంతో సమస్య పరిష్కారమవ్వడంపై లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.